అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :470 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం13 డిసెంబర్ 2025

# 2027 జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్...




**-2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**-రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ**

**-దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన**

**-జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం**

**-ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్-ఎన్యూమరేషన్ అవకాశం**

దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు-2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ.11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 'ఇళ్ల జాబితా, గృహ గణన' (%ఎశీబంవశ్రీఱర్‌ఱఅస్త్ర ఖఅఎ ఎశీబంఱఅస్త్ర జవఅంబం%) చేపడతారు. ఇక రెండో దశలో అసలైన 'జనాభా లెక్కింపు' (%ూశీజూబశ్రీఒఱశీఅ జుఅబఎవతీఒఱశీఅ%) కార్యక్రమాన్ని 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు.

అయితే, లడఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం జనాభా లెక్కింపును 2026 సెప్టెంబర్‌లోనే పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 లక్షల మంది ఫీల్డ్ సిబ్బంది పాల్గొననున్నారు.

**తొలి డిజిటల్ సెన్సస్... అనేక కొత్త ఫీచర్లు**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇది 8వ జనాభా గణన కాగా, మొత్తంగా 16వది. ఈసారి దీనిని పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నారు. డేటా సేకరణ కోసం ప్రత్యేకంగా మొబైల్ అప్లికేషన్‌ను (ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో) వినియోగిస్తారు. మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ %డ% మానిటరింగ్ సిస్టమ్ (%జవీవీూ%)' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనిని రియల్ టైంలో సమీక్షించే వీలుంటుంది.

ఈసారి ప్రజలకు 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పేరుతో స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు, అత్యంత ముఖ్యమైన అంశం కులగణన. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ 2025 ఏప్రిల్ 30న తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ జనాభా గణనలో కులాల వారీగా వివరాలను కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. రెండో దశలో జనాభా లెక్కింపుతో పాటే ఈ ప్రక్రియ జరగనుంది.

అమలు, ప్రయోజనాలు

ఎప్పటిలాగే, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇతర సిబ్బంది ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తారు. తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ పని చేస్తున్నందున వారికి ప్రత్యేక గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ డిజిటల్ ప్రక్రియ వల్ల డేటా నాణ్యత పెరగడమే కాకుండా, ఫలితాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వస్తాయి. 'సెన్సస్-యాజ్-ఎ-సర్వీస్ (%ఋఋూ%)' విధానంలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అవసరమైన డేటాను సులభంగా, వేగంగా, యంత్రాలు చదవగలిగే ఫార్మాట్‌లో అందిస్తారు. ఇది విధాన రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ బృహత్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివిధ సాంకేతిక పనుల కోసం స్థానిక స్థాయిలో సుమారు 18,600 మందిని 550 రోజుల పాటు నియమించుకోనున్నారు. దీని ద్వారా దాదాపు 1.02 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ డిజిటల్ ప్రక్రియలో పాల్గొనడం వల్ల సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు కూడా పెరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయి వరకు సూక్ష్మస్థాయిలో డేటాను అందుబాటులో ఉంచడం ఈ సెన్సస్ ముఖ్య ఉద్దేశం.

# ఇకపై టికెట్ రేట్లు పెంచం..

## నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు: మంత్రి కోమటిరెడ్డి

**-టాలీవుడ్‌కు మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక-పేదలపై భారం మోపలేమన్న మంత్రి**

**-సామాన్య కుటుంబం సినిమాకు వెళ్లాలంటే ధరలు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య**

తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.



## రవీంద్రభారతి ప్రాంగణంలో ఎస్పీ బాలు విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**-బాలు విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**

**-రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 15న ఆవిష్కరణ**

**-హాజరు కానున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి ప్రాంగణంలో దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 15న జరగనుంది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరు కానున్నారు.

రవీంద్ర భారతి ప్రాంగణంలో బాలు విగ్రహం ఏర్పాటును కొందరు వ్యతిరేకించగా, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ వ్యతిరేకతను



తప్పుబట్టారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కర్ణాటక ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్న తర్వాతే మ్యాచ్‌లకు అనుమతి ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి డీకే శివకుమార్ శుక్రవారం ప్రకటించారు. బెలగావిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. "బెంగళూరు నగరం ప్రతిష్ఠను కాపాడటానికే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తాం" అని శివకుమార్ తెలిపారు. భద్రతా ఏర్పాట్లను హోంమంత్రి జి. పరమేశ్వర పర్యవేక్షిస్తారని, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (%ఖూజాూ%) అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్, పోలీసు అధికారులతో చర్చించి తుది ప్రణాళికను సిద్ధం చేస్తారని వివరించారు. నిన్న రాత్రి జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూన్ 4న జరిగిన ఓ విజయోత్సవ వేడుక సందర్భంగా స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది అభిమానులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన తర్వాత చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కేఎస్‌సీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్, ఇతర ఆఫీస్ బేరర్లు.. సీఎం, డిప్యూటీ సీఎంను కలిసి మ్యాచ్‌ల పునరుద్ధరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థన మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. తాజా నిర్ణయంతో 2026 ఐపీఎల్ సహా అన్ని మ్యాచ్‌లు ఇకపై ఇక్కడే జరగనున్నాయి.





### అధికార పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి

# అభివృద్ధి చేసి చూపిస్తా

## -: గ్రామ అభివృద్దె తమ ఏకైక ధ్యేయం- సర్పంచ్ అభ్యర్థి బోయిని మానెమ్మ





పుల్కల్ (ప్రతినిధి)
ఈనెల 14న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పుల్కల్ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బోయిని మానెమ్మ బరిలో నిలిచారు అభ్యర్థికి ఉంగరం గుర్తు వచ్చింది అనంతరం ఆమె మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆమె అన్నారు అంతేకాకుండా గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి కొన్ని వార్డులలో మురికి కాలువలు సిసి రోడ్లు కనీస వసతులు లేక తమ గ్రామ.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పా డుతున్నారని .అని వారు అన్నారు .తాము ఈ ఎన్నికల్లో గెలిచిన వెంటనే .కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరిగే విధంగా తాము పని చేస్తామన్నారు ప్రజలకు 24 గంటల పాటు స్థానికంగా అందుబాటులో ఉంటూ. ప్రజల సమస్యల ను వెనువెంటనే పరిష్కరించడమే తమ ధ్యేయమని ఆమె అన్నారు కావున గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు గ్రామ ప్రజలను కోరారు అంతేకాకుండా తమ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో మాట్లాడి గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేయించుకొని అన్ని విధాలుగా తమ గ్రామాన్ని అభివృద్ధి చేసి తీరుతామన్నారు కావున తమను గ్రామ ప్రజలు ఆశీర్వదించి తమ ఉంగరం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్. మన్నే విట్టల్ చాకలి భాస్కర్ ఉదయ్ కుమార్ మొహమ్మద్ సాజిద్ మహమ్మద్ ఫయాజ్ అన్నివార్డుల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బోయిని మానెమ్మ-బి: అవకాశం ఇవ్వండి పుల్కల్ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

### - వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ గారి -:ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధులు అభివృద్ధి చేస్తా

(
ఈనెల 14 . నా జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పుల్కల్ మండల కేంద్రం నుంచి అధికార పార్టీ అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి అయిన బోయిని మానెమ్మ ఆమె గుర్తు అయినా ఉంగరం గుర్తుకు గ్రామ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆమె అన్నారు అంతే కాకుండా అధికారంలో ఉన్న తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ వారి బాలిక సహకారాలు విలువెంటనే పరిశీలించే దిశగా తాము పని చేస్తామని ఆమె




అన్నారు అంతేకాకుండా ప్రజలకు ఎల్లప్పుడూ 24గంటల పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి బాధ సహకారాలను అందిస్తూ గ్రామ అభివృద్ధి చేయడమే ఆమె ఏకైక లక్ష్యం అని అన్నారు అంతేకాకుండా గ్రామాన్ని కుల మతలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరిగేలా తాము కృషి చేస్తానని కావున గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో తమ గుర్తు అయిన ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అన్నారు. కావున గ్రామస్తులు ఇట్టి విషయాన్ని గుర్తుంచుకొని అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకొని తమ పనులను సద్వినిగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ గడ్డం పోచయ్య లంజా అయినా ప్రమీల ప్రభ జ్యోతి యశోద లక్ష్మి పార్వతి పార్వతి పరమేశా



ఉండేదా నేను ఎన్నికల్లో నిలబడ్డ కావున నా యొక్క సద్దెములు నా యొక్క గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

# సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం సిపిఐ ప్రచారం

చేర్యాల,డిసెంబర్13
ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే కత్తుల భాస్కర్ రెడ్డికే ప్రజలు పట్టం కట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు.శుక్రవారం చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కత్తుల భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉద్యమాలు నిర్వహిస్తూ గ్రామ మండలంలో నెలకొన్న అనేక సమస్యల సాధనలో భాస్కర్ రెడ్డి కీలకపాత్ర పోషించారని అన్నారు.గ్రామంలో నెలకొన్న త్రాగునీరు,సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం,వీధి దీపాలు కావాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనిచేశారని,గ్రామంలో పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి భవనం పూర్తయినంతవరకు పట్టు వీడకుండా పనిచేశారని,కడవెర్గు వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులకు వినతిపత్రాలు ఆందోళనలు నిర్వహించి స్పందన లేకపోవడంతో గాడిదకు వినతిపత్రం ఇవ్వడానికి కారణంగా అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి స్పందించి 24 గంటల్లోపు భూమి పూజ చేశారని తెలిపారు.గ్రామపంచాయతీలో అక్రమాలకు గురైన 2 లక్షల 43,192 రూపాయల నిధులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ చేయించి అక్రమనకు గురైన నిధులను రికవరీ చేపించారని,పోతిరెడ్డిపల్లి గ్రామం మీదుగా సిద్దిపేట డిపో నుండి వెళ్లే బస్సు సౌకర్యాన్ని కల్పించడం కోసం కృషి చేశారని అన్నారు.అర్హులైన పేదలందరికీ పింఛన్లు,రేషన్ కార్డులు,ఇండ్లు పథకాలను పేదలకు అందజేయడంలో భాస్కర్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని,వడ్ల కొనుగోలు కేంద్రం పడమటి కేశవపూర్ లో ఉండగా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం ఆందోళన



కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.విద్యావేత్తగా,ఉద్యమకారుడిగా పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నాడని భాస్కర్ రెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య కుడిక్యాల బాల్ మోహన్,నంగి కనకయ్య,నంగి సత్తయ్య,జింకల బాలమల్లు,రాజు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా:అమీరున్నిసా బేగం-నజీర్ పటేల్

రాయికోడ్ 12డిసెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అమీరున్నిసా బేగం- నజీర్ పటేల్ ను గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.శుక్రవారం నాడు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్యాలెట్ నమూనా పత్రాలను ఓటర్లకు చూపిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. తమకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.అమీరున్నిసా బేగం- నజీర్ పటేల్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇస్తే నిత్యం ప్రజలకు సేవ చేయడానికి అందుబాటులో ఉంటానని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేవిదంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రోషన్,జహీర్ పార్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా:

### -సర్పంచ్ అభ్యర్థి బిరాదర్ అనురాధ సంగమేశ్వర్ పాటిల్



రాయికోడ్ 12డిసెంబర్)
గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని రాయికోడ్ గ్రామం కాంగ్రెస్ పార్టి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బిరాదర్ అనురాధ సంగమేశ్వర్ పాటిల్ అన్నారు.శుక్రవారం నాడు సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. బ్యాలెట్ నమూనా పత్రాలను ఓటర్లకు చూపిస్తూ వారికి కేటాయించిన కత్తేర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ఉంటూ అనునిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. మంత్రి దామోదర్ రాజ నర్సింహా సహకారంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేవిదంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, వినయ్,కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా ఆదరించండి అభివృద్ధి చేస్తా:

### -సర్పంచ్ అభ్యర్థి నాగులపల్లి రాధిక యేసయ్య




రాయికోడ్ 12డిసెంబర్)
గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నాగులపల్లి రాధిక యేసయ్య అన్నారు.శుక్రవారం నాడు పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. బ్యాలెట్ నమూనా పత్రాలను ఓటర్లకు చూపిస్తూ ఓట్లను అభ్యర్థించారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంది సేవ చేస్తానని అన్నారు.సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ ప్రజలకు సేవ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు, దివ్యాంగులకు కెమ్మసారం అశోక్ సూచన



సిద్దిపేట,డిసెంబర్13
జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో దివ్యాంగులు,వారి కుటుంబ సభ్యులు కలిపి ఇంటికి ఐదు నుండి పది వరకు ఓట్లు ఉన్న కుటుంబాలు గణనీయంగా ఉన్నాయని,గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు దివ్యాంగుల సమస్యలను ప్రాధాన్యంగా పరిగణించాలని,గెలిచే సర్పంచ్ అభ్యర్థులు వారికి ధైర్యం,న్యాయం కల్పించాలని,అలాగే దివ్యాంగులు సమాజంలో గౌరవంగా జీవించడానికి గ్రామ పంచాయతీ స్థాయిలోనే సరైన చర్యలు తీసుకోవాలని వికలాంగులకు దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం వ్యవస్థాపకుడు కేమ్మసారం అశోక్ సూచించారు.

## ఆర్మీ శిక్షణ పూర్తి చేసిన కే.సోపాన్‌కు శాలువాతో సన్మానం చేసిన ఎస్ఐ రామకృష్ణ కాశీపురం



నాగల్ గిద్ద
నాగల్ గిద్ధ మండల పరిధిలోని కారముంగి గ్రామానికి చెందిన కే.సోపాన్ ఇటీవల ఆర్మీ జవాన్ శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా నాగల్ గిద్ధ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ కాశీపురం గారు శాలువాతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

### కత్తేర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించండి

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా:

### -బడ్కా నాగమ్మ అంజయ్య



రాయికోడ్10 డిసెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం చెర్ల నాగన్ పల్లి గ్రామంలో శుక్రవారం నాడు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బడ్కా నాగమ్మ అంజయ్య వార్డ్ మెంబర్లతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కత్తేర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.కత్తేర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడుతానని అన్నారు.దామోదర్ రాజ నర్సింహా సహకారం తో కుల మతాలకు అతీతంగా గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమం లో మాజీ సర్పంచ్ సంజీవ్, నాయకులు బసంతి, విట్టల్ ,గ్రామ పార్టి నాయకులు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.

## బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి.-లింగంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బూర కృష్ణ గౌడ్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
బీసీ బిడ్డగా నీ ముందుకు వస్తున్నాను మీ అమూల్యమైన ఓటుని బ్యాట్ గుర్తుపై వేసి అభివృద్ధికి పట్టం కట్టండి అని కృష్ణ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి గ్రామ ఎస్సీ, ఎస్టీ, బీసీ లు మద్దతు తెలిపిన నాయకుడిగా లింగంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బూర కృష్ణ గౌడ్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా గ్రామ ప్రజలను వేడుకున్నారు. లింగంపల్లి గ్రామంలో 80 శాతం బీసీ ప్రజలు ఉన్నరు. నేను గత 20 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో నాయకుడిగా గ్రామంలో అనేక సమస్యలపై ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నాను. గ్రామంలో అన్ని పార్టీల నుండి కూడా నాకు మద్దతు వస్తుంది. గతంలో యువతకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. గ్రామస్తులు అందరూ ఆలోచించి ఓటు వేసే సమయంలో మీ బిడ్డగా నేను మీ ముందుకు వస్తున్నాను మీ అమూల్యమైన ఓటుని "బ్యాట్" గుర్తుపై వేసి నన్ను ఆశీర్వదించండి అని వేడుకున్నారు.



**సర్పంచిగా ఆశీర్వదిస్తే నేను చేసే అభివృద్ధి పనులు.**

గ్రామంలో నూతన మహిళా సంఘం భవన నిర్మాణం, గ్రామపంచాయతీ భవనం శిథిలా వ్యవస్థలో ఉంది దానిని పునర్నిర్మించడం, గ్రామంలో అన్ని సిసి రోడ్లు అభివృద్ధి పరచడం, ఎలాంటి ఆటంకం లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, లింగంపల్లి, మనోహరాబాద్ కు బస్సు సౌకర్యం, మనోహరాబాద్ నూతన పాఠశాల భవన నిర్మాణం, మనోహరాబాద్ లో నూతన బిఆర్ అంబేద్కర్ భవనం నిర్మాణం చేపడతాం, లింగంపల్లి గ్రామ కంట భూమిలో నూతన క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి యువతకు అందుబాటులోకి తెస్తాం అన్నారు.

# కలెక్టర్ ఆదేశాలను ధిక్కరిస్తూ శ్రీ సాయి రాం నగర్‌లో రిజిస్ట్రేషన్లు.

## -సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలి అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
నిషేధిత భూమిలో రిజిస్ట్రేషన్ చేయొద్దని జిల్లా కలెక్టర్ ఉత్వరులను జారీ చేసినా చట్ట వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ చేసిన సీనియర్ అసిస్టెంట్ ఇన్చార్జ్ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలి అని తొర్రూరు గ్రామానికి చెందిన వ్యక్తి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం ఖాల్సా రెవిన్యూ భూమిలో సర్వే నెంబర్ 377, 405, 406, 407 తో పాటు మరి కొన్ని సర్వే నంబర్ లు వివాదాస్పదమైన ఈ భూమిలో శ్రీ సాయి రాం నగర్ అనే ఒక ప్రైవేటు వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ భూమిని ప్రభుత్వ భూమి ఇనాం భూమిగా గుర్తించి ప్రభుత్వం ఇచ్చిందని, నకిలీ ఓ.ఆర్.సి తో అప్పటి ఎమ్మెల్యే, కొంతమంది వ్యక్తులు కలిసి రిజిస్ట్రేషన్ చేయించి, నకిలీ పత్రాలు డాక్యుమెంట్లు సృష్టించి, ప్లాట్లుగా చేసి కొంతమంది వ్యక్తులకు అమ్మడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా ఈ భూమిపై అనేక ఉద్యమాలు చేశారు. 15 సంవత్సరాలు కోర్టులో కేసు కూడా నడిచింది. ఈ సంవత్సరం అక్టోబర్ 11వ తేదీన ఈ యొక్క భూమిలో ఇలాంటి కొనుగోలు అమ్మకాలు జరుగొద్దని, ఇలాంటి భూ వ్యవహారాలు చేయొద్దని, జిల్లా రెవెన్యూ కలెక్టర్ ఉత్వరులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం తాసిల్దార్, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టార్ కూడా నోటీసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల పాటించకుండా, చట్ట వ్యతిరేకంగా ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై, అందులో కొన్ని డాక్యుమెంట్లు, కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా కూడా లెక్కచేయకుండా, రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసిన ఇబ్రహీంపట్నం ఇన్చార్జి సబ్ రిజిస్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కొనుగోలుదారులను మోసం చేస్తూ ప్రభుత్వ ఇనాం భూమిని అమ్ముతున్న శ్రీసాయి రాం నగర్ వెంచర్ పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఎర్రుపాలెం లో ఊడ్చేసిన ఉంగరం సర్పంచ్ స్థానం కైవసం

అక్షర విజేత ఎర్రుపాలెం:
రసవత్తర పోరులో ఊహల కందని ఉంగరం ఎగసపడి మండల కేంద్రా సర్పంచ్ స్థానాన్ని పరిపూర్ణ మెజార్టీతో కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలి విడత దశలో పంచాయితీ సర్పంచ్ స్థానాలకు ఈ నెల 11న మొదటి విడతగాఎన్నికలు నిర్వహించగా ఆ ప్రక్రియలో భాగంగా తిరుగులేని ఆధిపత్యం సొంతం చేసుకొని ఎవరికి అందని ఊహలకు ఉంగరం గుర్తు తమ ప్రత్యర్థి అభ్యర్థిని పై విజయ డంక మోగించి సంబరాలు చేసుకున్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రమైన ఎస్సీ కాలనీ రామచంద్రపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విలయం కుమారుడైన నంద్రు వెంకటేశ్వర్లు ( ఎన్.వి) సతీమణి అయిన నంద్రు అశ్విని తమ సమీప అభ్యర్థిపై 364 ఓట్ల ఘనమైన మెజార్టీతో ఆల్ రౌండ్ ప్రతిభతో సర్పంచ్ స్థానాన్ని కైవాసం చేసుకున్నారు. నూతన సర్పంచి మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారకులైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ అధ్యక్షురాలు మల్లు నందిని విక్రమార్క ఆశీస్సులతో మరియు ప్రజాప్రతినిధులు ఎర్రుపాలెం కాంగ్రెస్ మండల కమిటీ ఆశీర్వాదాలతో సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచి దృఢమైన సంకల్పాన్ని అందించి పూర్తి మెజార్టీతో గెలిపించారని దానికి తొలత భట్టి విక్రమార్కకు నందిని లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నా విజయానికి శ్రమించి అవిశ్రాంతంగా సహాయ సహకారాలు అందించిన కార్యకర్తలకు, వెన్ను తట్టి నిలిచిన మండల కమిటీకి, ప్రజానీకానికి, ఓటర్ మహాశలకు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన ఉత్తేజంతో బలమైన సర్పంచి అభ్యర్థినిగా గెలిచి నిలిచిన నంద్రు అశ్వినికి శుక్రవారం వారి స్వగృహంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, పంభి సాంబశివరావు, టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య, చిప్పా మధు, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ,టౌన్ యూత్ అధ్యక్షులు రాజేష్ ,షేక్ హుస్సేన్, మహబూబ్,సుభాని,చెరుకు మల్లీ రామకృష్ణ,ఎస్కే బాజీ, తొరబా ,లాల్ పాషా, మగినం నాగేశ్వరరావు, షేక్ శభాష్, షేక్ గౌస్ బేగం ,గద్దల శ్రీనివాసరావు, దేశ పోగు రోశయ్య,దేవరకొండ ఏడుకొండలు, నంద్రు జనార్దన్, దేవరకొండ ప్రభాకర్, వేల్పుల కాంత్ కుమార్, నంద్రు రాజా,



దేశ పోగు కిషోర్,దేవరకొండ గోపాలరావు సమూహ ఆధ్వర్యంలో ఆమెకు శాలువతో చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం చావ మాట్లాడుతూ అంతరాలు లేని ప్రజాపాలన చేయాలని, ప్రజా సంక్షేమకై తమ శక్తి యుక్తి సామర్థ్యాలను ఉపయోగించి ప్రజా మన్నన పొందాలని ఆకాంక్షించారు

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా.

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి.-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అనబోయిన సంజీవరెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా ఉంగరం గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి అని అనబోయిన సంజీవరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అనబోయిన సంజీవరెడ్డి తమ విలువైన ఓటుని "ఉంగరం" గుర్తుపై వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఇప్పటికే లింగంపల్లి గ్రామంలో 59 ఇందిరమ్మ ఇండ్లు, 280 రేషన్ కార్డులు పించాము. ఆత్మీయ భరోసా ద్వారా 122 మందికి 6,000/- రూపాయలు చొప్పున ఇప్పించడం జరిగింది, 83 లక్షల రూపాయలతో సిసి రోడ్లు అభివృద్ధి పరచడం జరిగింది, గ్రామంలో 382 గృహ జ్యోతి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లు వస్తుంది, సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి లు కూడా ప్రభుత్వ సహకారంతో మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో అందజేశాము. గ్రామంలో ఎప్పుడు ఎవరికి ఏ అవసరం వచ్చినా మీ ముందు ఉండే వ్యక్తిగా ఈ 17వ తేదీన జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**సర్పంచ్ గా గెలిచిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభం.**

గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా ప్రతి వీధికి సిసి రోడ్లు ఏర్పాటు చేస్తాం, అలాగే అండర్ డ్రైనేజీ వీధిలైట్లు ఏర్పాటు, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు, లింగంపల్లి గేట్ నుండి గ్రామానికి స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం, మనోహరాబాద్ లో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు, నూతన రేషన్ షాపు, స్మశాన వాటిక అభివృద్ధి ఏర్పాటు చేయడం జరుగుతుంది. గ్రామానికి క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసి యువకులకు ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుంది, ఎమ్మెల్యే రెండో విడతలో 70 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు దాన్ని అమలు అయ్యేలా చూస్తాం ఇంకా గ్రామంలో పూర్తిస్థాయి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు



# శీర్షిక

## రేపటి భావి భారత పౌరులు

ఏ అమావాస్యలో పుట్టారో కానీ
అడుగు అడుగున అవమానలే

పలకా బలపం పట్టే మాచిట్టి సేతులకు
అడుగు అడుగున కష్టాలే

కొందరికి కన్నవారు వుండి
కొందరికి ఎవరూ లేక
పనికి బానిస అయి
మసివారిన మోములో
మోదమంటే ఎరగనివారు

బడికి వెళ్లాల్సిన వయస్సులో
భుజాన సంచి వేసుకుని
కాగితాలు ఏరుకుంటున్నారు

తల్లిదండ్రులతో హోటల్లో
సంతోషంగా విందు ఆరగించు వయస్సులో
కప్పు సాసర్లు కడుగుతున్నారు

చీవాట్లు చీదరింపులు
దెబ్బలు వారికి ఇచ్చే సత్కారములు

తిని పడేసిన ఎంగిలి మెతుకులు
వారి విందు భోజనాలు

ఈ పాపం కన్నవారిది
ఈ శాపం మన అందరిది

రాయిని చులకన చేస్తే
తట్టు తాకి కింద పడుతాము

రాయిని సరిఅయిన మార్గంలో పెడితే
గొప్ప శిల్పంగా మారుతుంది

బాలకార్మికులను చులకన చేస్తే
గ్యాంగ్లీడర్ అవుతారు

బాలకార్మికులను అక్కునచేర్చుకుంటే
దేశానికే దిక్సూచి అవుతారు

బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం
బంగారు భవితకు బాటలు వేద్దాం

బాలలకు మంచిరోజులు రావాలని కోరుకుంటూ



రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణా రాష్ట్రం
చరవాణి 9347042218.



# విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
పెద్ద శంకరంపేట మండలంలోని జుక్కల్, మూసాపేట్,టెంకటి,గోపని వెంకటాపూర్ గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడంతో వారిని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి జుక్కల్ గ్రామంలో ఎసమ్మ .
మూసాపేట్ గ్రామంలో సుగుణమ్మ అడివయ్య .
టెంకటీ గ్రామంలో కోణం సువర్ణ అంజయ్య .
గోపిని వెంకటాపూర్ గ్రామంలో రాణమ్మ సాయిలు ని శాలువాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యదులు, కోణం అంజయ్య,మాజీ సర్పంచ్ శంకరయ్య, నర్సింలు సెట్, నాయకులు సుభాష్,వెంకట్ రెడ్డి,నరసింహ చారి,మధుసూదన్ రెడ్డి,గంగారెడ్డి,వెంకటేశం సెట్,రాజు,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గత పది సంవత్సరాలలో ఆదివాసీ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించని బి ఆర్ ఎస్ పార్టీ.

**కేంద్ర సర్కార్ అప్పటి బి ఆర్ ఎస్ సర్కార్ సమన్వయం లేకపోవడంతో రోడ్డు పనులకు బ్రేక్.**

**మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు.- సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.**





అక్షర విజేత, బోథ్ ప్రతినిధి.
ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం లోని గుబిడి పల్లి గ్రామ పంచాయితీ లోని, చింతపల్లి గ్రామానికి వెళ్లగా కనీసం ద్విచక్ర వాహనం సైతం వెళ్లలేని దుస్థితి నెలకొంది. అప్పటి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పల్లెలకు కనీస మౌలిక వసతులు కల్పించడం లో పూర్తిగా విఫలం అయ్యిందని, మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు అన్నారు. తాను ఎంపీ గా ఉన్నప్పుడు అప్పటి కేంద్ర సర్కార్ ను ఒప్పించి రోడ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవలని కోరినప్పటికి, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సానుకూలంగా స్పందించాక పోవడంతోనే, రోడ్డు పనులు ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. స్థానిక ప్రజలు అత్యవసర సమయం లో వెళ్లాల్సి వస్తే ప్రాణాలు కోల్పోవే పరిస్థితి నెలకొందన్నారు. గర్భిణీ స్త్రీలకు, ఆసుపత్రి కి తీసుకెళ్లాల్సి వస్తే ఎడ్ల బండి దిక్కు గా గ్రామస్తులు ఇప్పటికి జీవిస్తున్నారన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ పెద్దల తో సంప్రదించి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దింతో గ్రామస్తులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ నెల పరిచిన అభ్యర్థి ని గెలి పించుకుంటామని మాజీ ఎంపీ కి హామీ ఇచ్చారు.మాజీ ఎంపీ వెంట డిసిసిబి అధ్యక్షులు అడ్డి భోజ రెడ్డి పాల్గొనారు.

# ఇందుర్తి నీ తప్పకుండా మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తాం

**నేను స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటా-ప్రజలు ప్రలోభాలకు గురికాకండి**

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా**



అక్షర విజేత: చిగురుమామిడి
ఇందుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.సర్పంచ్ ఎన్నికలో భాగంగా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చింతపూల నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు అంబేద్కర్ చౌరస్తా నుంచి స్కూల్ చౌరస్తా వరకు బారి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లైన్ లో మాట్లాడుతూ ఇందుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతపూల నరేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇందుర్తి గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. త్వరలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. చింతపూల నరేందర్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో గ్రామం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఇప్పటికే రెండు కోట్ల నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పనులు జరిగాయన్నారు.త్వరలో ఎల్లమ్మ ఆలయం వరకు రోడ్డు నిర్మిస్తామన్నారు. 25 పడకల ప్రాథమిక ఆసుపత్రికి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని కూడా ఇందుర్తిలో ఏర్పాటు చేస్తామన్నారు.గ్రామంలో రోడ్లు చాలా వరకు ధ్వంసమై ఉన్నాయని వాటిని మరలా నిర్మిస్తామన్నారు. అవసరమైన చోట డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటో స్టాండ్ నుంచి చింతలపల్లె వరకు అత్యధునాతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.



మండలంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చామన్నారు. స్థానికంగా ప్రజలకు నేను ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని అన్నారు.కొందరు అభ్యర్థులు దొరల లాగా వ్యవహరిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తనను కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




# మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బి ఆర్ ఎస్ కైవసం

**-పేట బి ఆర్ ఎస్ సర్పంచ్ గా జంగం రేణుక శ్రీనివాస్**

అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
పెద్ద శంకరంపేట మండలంలోని 27 గ్రామపంచాయతీలో 15 మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, బి ఆర్ ఎస్ కు చెందిన 7 సర్పంచులు, 5 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలుపొందారు. పెద్ద శంకరంపేట కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బి ఆర్ ఎస్ బలపరిచిన జంగం రేణుక శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆసూరి చంద్ర మురళి పంతులపై 25 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. పేట గ్రామపంచాయతీలో మొత్తం 14 వార్డులు ఉండగా 13 వార్డుల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా, 1 వార్డ్ బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపొందారు.పెద్ద శంకరంపేట లో మొత్తం 6696ఓట్లు ఉండగా 5318ఓట్లు పోలయ్యాయి. జంగం రేణుక శ్రీనివాస్1988 ఓట్లు రాగా, ఆ సూరి చంద్ర మురళి పంతులకు 1963 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఉన్న మరో అభ్యర్థి ఆర్ ఎన్ మాధవి సంతోష్ కుమార్ కు 1091 ఓట్లు రాగా, మరో కాంగ్రెస్ అభ్యర్థి ప్రత్యూష రెడ్డికి 82 ఓట్లు, బిజెపి బలపరిచిన అభ్యర్థి సుమలత శ్రావణ్ కుమార్ కు 64 ఓట్లు వచ్చాయి. కాగా 120 ఓట్లు చెల్లక పోగ, 10 ఓట్లు నోటాకు వచ్చాయి.



# డీలర్ గా సేవలందించి లీడర్ గా ఎదిగిన తిరుపతి....



అక్షరవిజేత మామడ:గత ఐదు సంవత్సరాలుగా మండలం లోని రాయదారి గ్రామ పంచాయితీ రేషన్ డీలర్ గా ప్రజలకు నిత్యావసర సరుకులు ప్రతినెల అందించి చేస్తున్న ఇంజినీర్ ఉద్యోగం వదిలి స్థానిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి రాయదారి గ్రామ సర్పంచ్ గా తొంబై ఎనిమిది ఓట్ల మెజారిటీ గెలుపొందారు. విజేత న్యూస్ తో ఆయన మాట్లాడుతూ మార్పు అనేది యువత ఆలోచన విధానం నుంచే ప్రారంభమవుతుందని యువత ఏమి సాధించాలన్నగాని గతంలో ఉన్న పెద్దల ఆలోచన సరళి గమనించి ఎదగాలని చెప్పారు. నిత్య జీవితం లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు యువత గమనించి మార్పుకు పునాది వేయాలన్నారు.రేషన్ డీలర్ గా సేవలందించిన తనకు అది ఒక చక్కని వేదికగా ఎంతగానో ఉపయోగపడింది అని వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి






అక్షర విజేత గజ్వేల్:
కారు డివైడర్ ను గుద్దుకొని మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో చోటుచేసుకుంది.రహదారిలో రాత్రి కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన బోగి నవీన్ తండ్రి నర్సింలు వయసు 24 సంవత్సరాలు వ్యక్తి నిమిత్తం ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు అర్ధరాత్రి ములుగు వద్ద ఏపీ 29%దీఖ%4281 నంబర్ గల కారు డివైడర్ ను గుద్దుకొని రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.శుక్రవారం రోజు గజ్వేల్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేశారు. తిప్పరం గ్రామం లో అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

# చేబర్తి సర్పంచ్ గా ర్యకం యాదగిరి ఎన్నిక



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో మొదటి విడత ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. సర్పంచ్ ర్యకం యాదగిరి, ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్ ,ఎన్నికయ్యారు.శుక్రవారం రోజున దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యకం యాదగిరి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు మా ప్యానల్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తానని, చేబర్తి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు,బబ్బూరి అనిల్ గౌడ్, పాలే శేఖర్, చమ్మని రాజు, పోయిల ఆంజనేయులు, బొమ్మని శ్యాంసుందర్, లింగని నర్సింలు, బబ్బూరి రాములు గౌడ్, జాలని బానర్సయ్య, ర్యకం కనకయ్య, బబ్బూరి వేణు గౌడ్, బబ్బూరి ఓంకార్ గౌడ్, కొంతం గణేష్, గంధమల్ల చంద్రం,బబ్బూరి విజయ్ గౌడ,గుర్రాల ఆంజనేయులు, చమ్మని నర్సింలు,దేశమైన యాదగిరి, గ్యార రాజు, గ్రామ యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురం లో శ్రీ పుష్పయాగ సహిత శ్రీ వేంకటేశ్వర వ్రతకల్పం




అక్షర విజేత ఎర్రుపాలెం:
తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని తెలంగాణ చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధానంలో శ్రీ పుష్పయాగ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామివ్రతకల్పం ఉత్సవములు అత్యంత వైభవో పేతంగా నిర్వహించబడునని ఆలయ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఏకాదశి రోజున శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రీతిపాత్రమైన వివిధ రకాల పుష్పములతో పుష్ప యాగం ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు.ఈ వ్రతము 15 .12 .2005 సాయంత్రం నాలుగు గంటలకు వకుళామాత స్టేడియం నందు ఘనంగా నిర్వహించబడునని అర్చకులు తెలియజేశారు. ఆసక్తి గల భక్తులు 14.12 . 2025 తేదీ సాయంత్రం నాలుగు గంటలకు లోపు దేవస్థానం ప్రధాన కౌంటర్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరనైనది. ఈ ప్రక్రియలో భాగంగా పేర్లు నమోదు చేసుకున్న వారిని మాత్రమే వ్రతమునకు అనుమతించబడునని కావున భక్తులు ఈ విషయాన్ని గమనించగలరని దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు పేర్కొన్నారు

# ప్రమాదంలో నియోజకవర్గవాసులు మృతి చెందడం చాలా బాధాకరం



పలమనేరు,పెన్
అల్లూరి జిల్లా, మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రమాదం చాలా బాధాకరం 9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల మృతి పట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం విచారం వ్యక్తంచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..అల్లూరి జిల్లా,మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 9మంది మృతి చెందటం శోచనీయం.మృతి చెందిన వారిలో ఇద్దరూ పలమనేరు నియోజకవర్గానికి చెందిన వారవ్వడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు

# గొప్ప ప్రధానుల్లో ఒకరైనా అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంలో పాల్గొన్న మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం

సందర్భంగా నూతన విగ్రహావిష్కరణ %–% కర్నూల్ గౌరీ గోపాల్ సర్కిల్ ముఖ్య అతిథులుగా హాజరైన వారు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ ,టీజీ వెంకటేష్ ,ఆరోగ్య శాఖ మాత్యులు సత్య ప్రసాద్ , మన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. మరియు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మరియు కూటమి నాయకులు

జాతీయ నాయకుడికి జాతీయ గౌరవం %–% వాజ్‌పేయి నూతన విగ్రహం ఆవిష్కరణతో కర్నూల్ నగరం మరో చారిత్రక ఘట్టాన్ని చూసింది.

అభివృద్ధి సంకల్పానికి ప్రతీక వాజ్‌పేయి గారి పాలనలో ప్రారంభమైన సువర్ణ చతుర్భుజం వంటి మహా ప్రాజెక్టులను గుర్తుచేస్తూ నాయకులు అభినందనలు తెలిపారు.

కొత్త తరానికి ప్రేరణ ఆయన త్యాగం, కవిత్వం, నాయకత్వం యువతకు ఆదర్శం టీడీపీ ఇంచార్జ్ రాష్ట్రపతి పురస్కార గ్రహీత కవి వాజ్పేయి విగ్రహం



ముందు పుష్పాంజలి రాఘవేంద్ర రెడ్డి మరియు నాయకులు భక్తివిశ్రాంతితో పూలమాలలు సమర్పించారు.

కూటమి నేతల ఐక్య సందేశం %–% అభివృద్ధి కోసం కలిసి పనిచేయడం వాజ్‌పేయి గారి బాట అని సభలో ప్రతిధ్వనించింది.

జనాభిమానంతో నిండిన వేదిక %–% పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని మహానేతకు గౌరవం తెలిపారు.

రాజకీయాలను మించి దేశభక్తి వాజ్‌పేయి



రాజకీయాలు కాదు%ొ% ఆయన దేశభక్తి మనకు మార్గదర్శకం అని ఇంచార్జ్ పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో ముందుకు వాజ్‌పేయి గారి విలువలు, పారదర్శక పాలనను అనుసరిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కొనసాగుతుందని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.

పై కార్యక్రమం లో జిల్లా కూటమి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా ఏర్పాటు అయ్యేంతవరకు ఉద్యమ ఆగదు

### మొదట రోజు దీక్షలో కూర్చున్న సుంకేశ్వరీ గ్రామస్తులు

మంత్రాలయం

ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ పిలుపుమేరకు మంత్రాలయంలో మొదటి రోజు సుంకేశ్వరి గ్రామస్తులు స్వామినాథం, బాల స్వాముల ఆధ్వర్యంలో 20 మంది కూర్చున్నారు, దీక్షకు మద్దతుగా మంత్రాలయం దళిత సంఘ నాయకులు కయ్యోను , సుందరం, యోబు నెపోలియన్ రాయలసీమ సాధన సమితి వేదిక అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి, వై ఎన్ రెడ్డి, పట్నం రాముడు, సుధాకర్ బిఎస్పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ కర్నూలు జిల్లా సాధన సమితి అధ్యక్షులు శేషాద్రి వీహెచ్పీఎస్ అధ్యక్షులు ఆర్ సత్యనారాయణ రెడ్డి, ఏపీ సి ఎల్ సి జిల్లా ఉపాధ్యక్షులు కే గణేష్, బీసీ నాయకులు బతకన్నా, ఎమ్మిగనూరు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, ఆదోని జేఏసీ నాయకులు కామ్లు




గణేష్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాల చార్లెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమన్న, బేడ బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, బీఎస్పీ బోయ కన్వీనర్ బోయ రవికుమార్, బీసీ సంఘ నాయకులు దేవేంద్ర, బోయ విజేయుడు ఆటో యూనియన్ నాయకులు రాజు, బి ఎస్ ఎస్ నాయకులు ప్రసన్న , వైఎస్ఆర్సిపి స్టూడెంట్ యూనియన్ లీడర్ మహబూబ్,మాల మానాడు నాయకులు గడ్డం హుసేని తదితర సంఘ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ అమ్రేష్ మాట్లాడుతూ ఆదోని డివిజన్



పశ్చిమ ప్రాంతం వలసలు నివారణ ప్రాజెక్టుల నిర్మాణం విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగైన వైద్యం మెరుగైన రోడ్లు నిర్మాణం ప్రజలకు అందుబాటులో రావాలంటే జిల్లాతోనే సాధ్యమని అన్నారు, తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆదోని ను జిల్లాగా ప్రకటించాలని అన్నారు. ఈ దీక్షకు రాజకీయ, వామపక్ష పార్టీలు వివిధ సంఘ నాయకులు ప్రజలు అందరూ మద్దతుగా ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుదాసు కుమార్ రాజు రాజేష్ లోకేష్ దేవా చిన్న బాలస్వామి ఆదామ్ కుమారస్వామి నరసింహస్వామి వీర ప్రతాపరెడ్డి మరియు తదితరలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం

## ఆశీర్వదించి బారి మెజారిటీతో గెలిపించండి:అశోక్ యాదవ్




న్యాల్కల్

న్యాల్ కల్ మండల పరిధిలోని చాల్కి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి అశోక్ యాదవ్ పోటీ చేస్తున్నారు. శుక్రవారం ప్రజల ఆశీస్సులతో చాల్కి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు సబ్బండ ప్రజలతో బారి ఎత్తున ప్రచారం చేసి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అదేవిధంగా వర్డ్ మెంబర్లకు గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అశోక్ యాదవ్ కు చాల్కి గ్రామ ప్రజలు అశోక్ యాదవ్ కు మద్దతు దారులు ఆశీర్వదించడం జరుగుతుంది ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మీ వెంట మేమున్నామంటూ తెలిపారు .ప్రజల మద్దతు ఉంటుంది అశోక్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని గ్రామస్తులు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు, 6గ్యారంటీ లు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మెడలు వంచి పనులు చేసుకుందామని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కైరుద్దీన్ పటేల్ . బసవరాజ్, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆనంద్. అనిల్, ప్రకాష్, గొల్ల రాములు, బసయ్య సామి. మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ , నర్సిములు,శరణప్ప,. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు అనేకమంది పాల్గొనడం జరిగింది.విద్యార్థులకు క్రికెట్ ఆడే ఆటగాళ్లకు ఎల్లప్పుడు మద్దతుంటూ నేనున్నానంటూ క్రికెట్ టోర్నమెంట్ లకు లక్ష రూపాయలు



డొనేట్ చేయడం జరిగింది టెంపుల్ లకు అనేక కార్యక్రమాలకు డొనేట్ చేయడం జరిగింది






# ఫుట్ బాల్ గుర్తు అభ్యర్థికి విశేష ఆదరణ

అందోల్

నేరడిగుంట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నుండి మంత్రి దామోదర రాజనర్సింహ బలపరచిన అభ్యర్థి పట్లోళ్ల వైద్యనాథ్(రాజు)కు ప్రజల నుండి రోజు రోజుకి మద్దతు పెరుగుతుంది.గడప గడపకు తిరిగి ఓట్లు అడుగుతున్న దశలో ఇంట్లోకి ఆహ్వానించి శాలువల తో సన్మానం చేస్తూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు.ఇలా ప్రజలు పట్లోళ్ల రాజుకు బ్రాహ్మరథం పడుతున్నారు.మాజీ సర్పంచ్ చందులత వీరమల్లప్ప అభివృద్ధి కొనసాగిస్తూ నేరడిగుంట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని కోరుతున్నారు.మీకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చడానికే వచ్చానని తప్పకుండా మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో మార్కెట్ కమిటీ చేర్మన్ జగన్మోహన్ రెడ్డి,మైలుగుండ్ల వీరమల్లప్ప దోడ్డోళ్ల కిష్టయ్య,మెంబర్ కిష్టయ్య,అండదండలతో తప్పకుండా అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# నా మాట మీద నమ్మకంతో ఫుట్ బాల్ గుర్తుకు ఓటెయ్యండి -మక్త జగన్మోహన్ రెడ్డి

అందోల్)



నేరడిగుంట గ్రామంలో గత నలబై సంవత్సరాలుగా గ్రామానికి సేవ చేస్తూ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు మంచి జరిగే కార్యక్రమంలు చేస్తున్నానని వారి ఆశీర్వాద బలంతో మంత్రి దామోదర అండతో ఈరోజు మార్కెట్ కమిటీ చేర్మన్ పదవి పొందనని ఇప్పుడు కూడా మీ ఆశీర్వాద బలంతో పట్లోళ్ల వైద్యనాథ్(రాజు)ని దామోదర సారుతో మాట్లాడి నిలబెట్టానని తప్పకుండా ఫుట్ బాల్ గుర్తు మీద నా మీద నమ్మకంతో ఓటేసి గెలిపించాలని గ్రామాభివృద్ధి నా బాధ్యత అని మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి నేరడిగుంట గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.పెన్ గన్ తో ప్రత్యేకంగా మాట్లాడుతూ పట్లోళ్ల రాజుకు గ్రామం విషయంలో ఒక లక్ష్యం ఉందని గత 18 సంవత్సరాలు గా కేతకి సంగమేశ్వర స్వామి జాతర నిర్వహిస్తున్నాడని ఎప్పుడు గ్రామం గ్రామ ప్రజల గురించే ఆలోచిస్తూ ఉంటాడని,గత సర్పంచ్ చందులత వీరమల్లప్ప రాజు ఒక కమిట్మెంట్ ఉన్న వ్యక్తులని అందుకే వారిని నమ్మి నిలబెట్టానని నా మీద నమ్మకంతో ఎవరి మాటలు నమ్మకుండా పట్లోళ్ల వైద్యనాథ్ గుర్తు ఫుట్ బాల్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు.

# ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి దీవించండి

అందోల్)



నేరడిగుంట గ్రామ ప్రజలు మా పట్లోళ్ల కుటుంబానికి మంత్రి దామోదర రాజనర్సింహ, మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ టికెట్ ఇవ్వడం జరిగింది. వాళ్ళు నా మీద నమ్మకంతో పెట్టుకుని ఇచ్చిన ఈ సర్పంచ్ పదవికి న్యాయం చేసి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని అధికార పార్టీ అభ్యర్తి పట్లోళ్ల వైద్యనాథ్(రాజు) నేరడిగుంట గ్రామ ప్రజలను కోరారు.నేను ఎవరి మీద పోటి చేయాలని రాలేదని గ్రామాభివృద్ధి పోటీ పడి చేయాలని వచ్చానని దయచేసి ఆలోచించాలని అన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో అందరూ ఊరి మీద పడి సంపాదించాలనే ఆలోచన ఉన్నవారే ఎక్కువ మంది ఉంటారు,అలాంటి ఆలోచన లేకుండా నాకు దేవుడు ఇచ్చిన ఆస్తులు సరిపోను ఉన్నాయి,కానీ మా అల్లుడు మైలుగుండ్ల వీరమల్లప్ప చేసిన అభివృద్ధి వారికి లభించిన పేరు ప్రఖ్యాతలు చిరస్థాయిగా నిలబడేలా చేశాయి. కాబట్టి అది నాకు ఒక అవకాశంగా భావించి మంత్రి హామీ ఇవ్వడంతో సర్పంచ్ గా సేవ చేయాలనే తపన తప్ప వేరే ఏమి లేదని పెన్ గన్ తో తన మనోగతాన్ని వెల్లడించాడు.అందుకు నా విన్నపాన్ని మన్నించి ఎవరు ఏమి చెప్పిన అన్ని ఆలోచించి మా కుటుంబం గురించి ఆలోచించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి గెలిపించి నన్ను దీవించాలని ప్రజలని కోరారు.

# ఐసిటిసి ల్యాబ్ ను ఆకస్మికంగా తనిఖీ

జహీరాబాద్

డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ (ఎచ్ ఐ వి/ఎయిడ్స్) నాగరాజు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఐ సి టి సి ల్యాబ్ ను ఆకస్మిక తనిఖీ చేసినారు రికార్డ్స్ మరియు ఎచ్ ఐ వి కిట్స్ సక్రమంగా ఉన్నాయా లేదా అని సిబ్బంది నీ అడిగి తెలుసుకు న్నారు. అందరికి రక్త పరీక్షలు జరుగుతున్నాయా అని పేషంట్స్ నీ అడిగి తెలుసుకున్నారు. అందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎచ్ ఐ వి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం సూపరిండెండెంట్ డాక్టర్ శ్రీధర్ ని కలిసి అన్ని వివరాలు అడిగి తెలుసుకునారు.తదనంతరం సూపరింటెండెంట్ అధ్వర్యంలో నాగరాజు ని సన్మానం చేసినారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శేషు, ల్యాబ్ టెక్నిషియన్ బండి సుధాకర్, కౌన్సిలర్ దండయ్యా తదితరులు పాల్గొన్నారు.



# ఇండి గ్యాప్ పొలంబడి ఎవాల్యుయేటర్ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి.

కోడుమూరు ్ 12/12/2025 :సి బెళగల్ మండలంలోని పోలకల్ గ్రామంలోని రబీ సీజన్లో సాగు చేసినటువంటి శనగ పంటలో ఇండి గ్యాప్ పొలంబడి ఎవాల్యుయేటర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇండ్ గ్యాప్ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశ్యం 30 మంది రైతుల సమూహంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. దీనిలో ముఖ్యంగా ఎలాంటి పురుగు ఎరువులు వినియోగించకుండా కేవలం సేంద్రీయ ఎరువులతో సస్యరక్షణ చర్యల ద్వారా ఈ యొక్క పొలంబడి కార్యక్రమం జరుగుతుంది అని తెలియజేశారు. అదేవిధంగా రైతులకు మంచి అవగాహన కల్పిస్తూ రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే ఈ



పొలంబడి కార్యక్రమంలో పాల్గొని, ప్రతి రైతు ఈ విధానాన్ని అవలంబించాలని తెలియజేశారు. పొలం బడిలో పండించినటువంటి పంటకు మంచి దిగుబడి అదే విధంగా నాణ్యమైనటువంటి మార్కెటింగ్ సదుపాయము ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏ రాధా గారు మాట్లాడుతూ ప్రతి రైతు ఈ ఇండి గ్యాప్




పొలంబడిని ఉపయోగించుకొని సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈవోలు శిరీష మరియు హిమబిందు, విఎఏ లలిత రైతులు సోమప్ప, సీమోను, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు మండలం సుంకేసుల గ్రామంలో చేప పిల్లలను వదిలిన కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి

కోడుమూరు 12/12/2025జలాశయం పరిసర ప్రాంతాల్లో చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల ఆదాయాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని మత్స్యకార శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు మండలం సుంకేసుల గ్రామంలో లిచేప పిల్లల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి గారికి జిల్లా మత్స్యశాఖ అధికారులు,స్థానిక టీడీపి నాయకులు, మత్స్యకార సోదరులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "ప్రభుత్వం చేపట్టిన మత్స్య సంపద అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా జలాశయాలలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. చేప పిల్లల వదిలింపు ద్వారా చేపల పెరుగుదల వేగవంతం అవుతుంది. దీంతో మత్స్యకారులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయి," అన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రాథమిక లక్ష్యమని, మత్స్యకారుల జీవనోపాధి బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మత్స్యకార సోదరులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అలాగే, చేప పిల్లల సంరక్షణ, జలాశయంలో చేపలకు కన్సర్వేషన్ చర్యలు, వనరుల నిర్వహణ వంటి అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. చేపల పెరుగుదలకు అనుకూలమైన పరిస్థితులను సృష్టించేందుకు శాఖ పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకారులు,గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం చేపల పెంపకానికి ఇంత ప్రాధాన్యం ఇచ్చి చేప పిల్లలను విస్తృతంగా వదిలించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం వల్ల సుంకేసుల ప్రాంతం మొత్తం చేపల ఉత్పత్తిలో భారీ వృద్ధి నమోదు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా, స్థానిక మత్స్యకార శాఖ



అధికారులు,డైరెక్టర్లు,కూటమి నాయకులు,సమక్షంలో చేప పిల్లల వదిలింపు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ గారు, డైరెక్టర్లు,కూటమి నాయకులు, కార్యకర్తలు, మత్స్యకారులు,మహిళలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# దోమలనివారణతో ప్రాణాంతక వ్యాధులు దూరం

## పినపాడుపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు

తెనాలి... న్యూస్ 12 12 25 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు దోమల పుట్టుకను అరికట్టగలిగితే ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ,చికున్ గున్యా, ఇతర వ్యాధులకు గురికాకుండా ఉండవచ్చని పినపాడు అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు తెలిపారు. దోమల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మలేరియా , ఫైలేరియా , ఆరోగ్య సిబ్బందితో కలిసి పట్టణంలో దోమల నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా ఇంటింటికి తిరిగి దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠఉమాకాంత్ ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి , ఫైలేరియా ఎస్ హెచ్ఐ గుద్దంటిరవికుమార్ తదితరులతో కలిసి పాల్గొన్న ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు మాట్లాడుతూ దోమ చిన్నదే అయినా దానివలన వచ్చే వ్యాధులు పెద్దవని, దోమల నివారణ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాల్లో దోమల సంఖ్య పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి పలు రకాల వ్యాధులకు కారణమవుతున్నాయని అన్నారు. దోమలను అశ్రద్ధ చేస్తే బోదకాలు వంటి వ్యాధులతో దీర్ఘకాలిక%శీ%గా బాధపడాల్సి వస్తు%శీ%దన్నారు. ఇటీవల స్క్రబ్ టైఫస్ అనే కొత్త వ్యాధి వస్తుందని, నల్లి వంటి చిన్న పురుగు కుట్టడం




వలన ఈ వ్యాధి సోకుతుందని, ఈ పురుగులు ఎక్కువగా పిచ్చి మొక్కలు పెరిగే ప్రాంతాల్లో, పొలాల్లో ఉంటాయని అన్నారు. ఈ పురుగు కుట్టిన వారికి శరీరంపై నల్లటి మచ్చ ఏర్పడుతుందని, నాలుగైదు రోజులు తగ్గకుండా జ్వరం తలనొప్పి, జలుబు వంటి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేస్తే గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు ,రక్తప్రసరణ పై ప్రభావం చూపి కొన్ని సందర్భాల్లో ప్రాణహాని కూడా సంభవించవచ్చని అన్నారు. ఈ వ్యాధి నివారణకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మందులు ఉచితంగా పంపిణీ చేయబడతాయని ఈ వ్యాధి లక్షణాలు కలిగిన వారు వెంటనే సంప్రదించి చికిత్స చేయించుకోవాలని ఆయన కోరారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని , మన ఇళ్లలో ఉండే రోళ్ళు,పాత టైర్లు, కొబ్బరి బోండాలు, కూలర్లు వంటి వాటిలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వ వలన లార్వా తయారై దోమల సంఖ్య పెరిగిపోతుందని అన్నారు. దోమల నివారణకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే గా పాటిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. దోమల నివారణకు మలేరియా, ఆరోగ్య సిబ్బందికి, అందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు బండారు మల్లేశ్వర రావు తిరువీధుల శివరామ ప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ మున్నంగి రత్నాకరరావు, దీపాల శ్రీనివాసరావు, సయ్యద్ కరిముల్లా , ఆలా వేణుగోపాలరావు , సంకాశరత్ బాబు , షేక్ బాషీద్, ఫార్మసిస్ట్ బి. సంధ్యారాణి , పి.సుధీర్ కుమార్, డీఈవో టి.వెంకటగోపాలకృష్ణ, స్టాఫ్ నర్స్ ఆర్.గురవమ్మ, ఏఎన్ఎం నిర్మల , శ్రీదేవి, సుశాంతి ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# దుబాయ్ క్రిస్మస్ సంబరాలకు ఎలమంచిలి ప్రవీణ్‌కు ప్రత్యేక ఆహ్వానం

తిరుపతి డిసెంబర్ 12,
యూఏఈ దుబాయ్‌లో జరగనున్న క్రిస్మస్ సంబరాలకు బిషప్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్‌కు ముఖ్య ప్రసంగీకులుగా ఆహ్వానం అందింది. క్రిస్మస్ కార్యక్రమాల కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ రత్నం ఈ వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 14న యెహోవా షాలోమ్ ప్రార్థన మందిరంలో మధ్యాహ్నం 12 నుంచి 2.30 వరకు మహిళల క్రిస్మస్ ఆరాధన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని పాస్టర్ సంపదరావు ఆడిదల, పాస్టర్ నల్లి మోహనరావు వ్యవహరిస్తారు. అనంతరం గ్రాండ్ ఎక్సెల్సియర్ హోటల్‌లో విందు ఏర్పాటు చేస్తున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 నుంచి 4.30 వరకు కెరీర బిల్డింగ్‌లోని ఫెయిత్‌ఫుల్ గాస్పెల్ కరామ చర్చ్‌లో కూడా డాక్టర్ ప్రవీణ్ ప్రధాన ప్రసంగం ఇవ్వనున్నారని పాస్టర్ సరేలే యేసు, సిస్టర్ మేరీ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుని సంగీత సేవ బ్రదర్ ప్రవీణ్ నిర్వహిస్తారు. డిసెంబర్ 12 నుండి 18 వరకు దుబాయ్‌లో పలు క్రైస్తవ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పాల్గొననున్నట్లు కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ తెలిపారు.



# అదుపుతప్పి కాలువలో బోల్తా పడిన కొబ్బరికాయలోడు వాహనం...

## - ముగ్గురు మృతి పలువురికి గాయాలు..

బాపట్ల కొల్లూరు మండలం
వెల్లటూరు తెనాలి రహదారిపై దోనేపూడి కోటిపల్లి మధ్య కొబ్బరికాయ లోడుతో తెనాలి వెళ్తున్న టాటా ఏస్ వాహనం అదుపుతప్పి కాలువలో బోల్తా పడింది ఈ సంఘటనలో ముగ్గురు మృతి చెందారు పలువురికి గాయాలయ్యాయి సంఘటన జరిగిన స్థలాన్ని వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పలువురు టిడిపి నాయకులు సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు..స్థానికుల సమాచారం మేరకు క్షత గాత్రులను మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు..



## నందుల పేట పట్టణ ఆరోగ్య కేంద్రం నందు సెమీ క్రిస్మస్ వేడుకలు.

### -వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక

తెనాలి..
స్థానిక నందుల పేటలోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి,ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఎస్ హెచ్ఐ గుద్దంటి రవికుమార్, మలేరియా, ఫైలేరియా సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణిడాక్టర్ వేముల ప్రియాంక క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికి క్రిస్టమస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ క్రీస్తు చెప్పిన ప్రేమ ,జాలి, దయ ,కనికరం వంటి బోధనలు అనుసరణీయమని అన్నారు. ఒకరి ఎడల ఒకరు ప్రేమ కలిగి సమైక్యంగా, సోదర భావంతో జీవించాలని ఆమె కోరారు. అందరూ కలిసి ఇటువంటి కార్యక్రమాలు చేసుకోవడం వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని అన్నారు. కార్యక్రమా%శీ%లో హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత ,టిబిసూపర్వైజర్ రవికుమార్, సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు ,బండారు మల్లేశ్వరరావు, తిరువీధుల శివరామ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు





## ఇసుకపల్లి చెన్నమల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి 40 లక్షల రూపాయలు గ్రాంట్ మంజూరు చేసిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కార్య నిర్వహణ అధికారి..

రేపల్లె
రేపల్లె పట్టణము ఇసుకపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వర స్వామి వారి దేవస్థానము అభివృద్ధి పనుల నిమిత్తము పుర ప్రముఖులు స్వామివారి భక్త బృందము మహిళా తల్లుల వినతుల మేరకు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అనగాని శివప్రసాద్ స్వయముగా దేవాలయం దర్శించి భక్తులు కోరిన దేవాలయ అభివృద్ధి పనులు సత్వర అవసరము అని భావించి గ్రాంట్ దేవాదాయశాఖ ఇంజనీర్స్ అంచనా ప్రకారము దేవాదాయ శాఖ సర్వ శ్రేయోనిధి నిధులనుండి రాష్ట్ర దేవాదాయశాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ద్వారా శాఖ ఉన్నతాధికారులనుండి 40 లక్షల రూపాయలు గ్రాంట్ గా మంజూరు చేయించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు స్థానిక శాసనసభ్యులు అయిన అనగాని సత్యప్రసాద్ కి, రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డికి అనగాని శివప్రసాద్ కి కృతజ్ఞతలు శుభాభినందనలు తెలిపిన కార్యనిర్వాహణాధికారి దీవి వెంకటప్పలాచార్యులు భక్త బృందముపట్టణ ప్రముఖులు పుర పెద్దలు పాల్గొన్నారు..



# బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారిగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ



బాపట్ల 5బాపట్ల జిల్లావిద్యాశాఖ అధికారిగా డి.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి బాపట్ల జిల్లాకు బదిలీపై వచ్చిన డి.శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా జిల్లా %ఎ%కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ని కలసి మొక్కను అందజేశారు. అనంతరం డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు.

# విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదంచేయాలని ఐకెపి వివోఏ యూనియన్ గా పోస్టర్స్ ఆవిష్కరణ..

రేపల్లె.. . 12 12 25 చెరుకుపల్లి మండలం ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద జరిగిన ఐకెపి విఓఏ యూనియన్ సమావేశం జరిగింది,ఈ సమావేశంలో పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది.అనంతరం సిఐటియు రాష్ట్రకార్యదర్శి కె.ధనలక్ష్మీ మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయన్నారు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక,ఉద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని, కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని పేర్కొన్నారు.ఏళ్ల తరబడి పనిచేస్తున్న వెలుగు విఒఎలకు కనీసవేతనాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్రంలో కోటి మంది పేదమహిళల అభ్యున్నతి కోసం పనిచేసే విఒఎల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందన్నారు,తక్షణమే విఒఎలను సేర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.సిఐటియు అఖిలభారత మహాసభలు రాష్ట్రంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 15నుంచి యూనియన్ సభ్యులందరూ తమ ఇళ్లపై సిఐటియు పతాకాన్ని ఎగురవేయాలని కోరారు, రాష్ట్రకమిటీ సభ్యుల విఒఎలకు వేతనాలు పెంచాలని,బకాయిలు చెల్లించాలని,ఆన్లైన్ వర్క్ సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని,రెండేళ్ల స్త్రీనిధి ఇన్సెంటివ్స్ వెంటనే చెల్లించాలని, 10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,హెచ్ఎర్ పాలసీని అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు, పాలకులు మారినప్పుడల్లా విఒఎల అక్రమ తొలగింపులు పెరుగుతున్నాయని,దీనిని



నివారించాలంటే హెచ్ఎర్ పాలసీ అమలు అవసరమన్నారు,ఐడి కార్డులు, యూనిఫాం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సీహెచ్.మణిలాల్, ఐకెపి విఓఏ యూనియన్ నాయకులు తులసి, వనజాక్షి తదితరులు పాల్గొన్నారు...

# అడవులదీవి లో "హిందూ సమ్మేళనం"

రేపల్లె..



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శత జయంతి ఉత్సవాలలో భాగంగా అడవులదీవి శివాలయం ప్రాంగణంలో 14వ తేదీ ఆదివారం సాయంత్రం మూడు గంటల నుండి హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నందిపాటి సాంబశివరావు స్వామి తెలియజేశారు వారు మాట్లాడుతూ హిందువులు కులభేదాలు లేకుండా ఐక్యంగా ఉండాలని ఈ ఐక్యత సాధించటం కోసం హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ హిందూ సమ్మేళనంలో అయోధ్య రామాలయ బాల రాముని విగ్రహం కు యంత్రాలు సమర్పించిన బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలియజేశారు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా బౌద్ధిక ప్రముఖ ఎస్ నరేంద్ర, జిల్లా కార్యవాహ వరికూటి శివగోపి, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, యల్లావుల అంకమ్మరావు, ఆలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# రసాయనిక ఎరువులు వాడకం తగ్గించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చు

## - రేపల్లె..సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లక్ష్మీ.

రేపల్లె.. 12 12 25 మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ బోరమాదిగపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో నేల ఆరోగ్యం సారవంతమైన నేల గురించి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగింది దీనిలో భాగంగా ముఖ్య అతిథిగా ఏరువాక కేంద్రం బాపట్ల నుండి శాస్త్రవేత్త డాక్టర్.అచ్యుత రాజు మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ గురించి నేల మానవునికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప సహజ సంపద సహజ వనరులు అయిన నేల, నీరు, గాలి, భూసారాన్ని కాపాడుకొంటూ నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలి. రైతులు అధిక నికర ఆదాయాన్ని పొందటానికి నేల ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలి అని సూచించారు.నేల ఆరోగ్యం ఎందుకు అంటే పంటలకు పోషకాలు, నీరు, గాలి అందించి, వేర్ల పెరుగుదలకు తోడ్పడుతుంది, నేల కోతను తగ్గిస్తుంది అని సారవంతమైన నేల లక్షణాలు: లోమ్ నేలలు మంచివి, ఇవి ఇసుక, బంకమట్టి, రేగడిమట్టిల సరైన మిశ్రమం, మంచి పారుదల, నీటిని నిలుపుకునే శక్తి కలిగి ఉంటాయి అని తెలిపారు. రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి. లక్ష్మీ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం లో భాగంగా నేలను దున్నకుండా పంటలు పండించడం. కవర్ క్రాప్స్ (కప్పు పంటలు): నేలను ఎప్పుడూ కప్పి ఉంచడం.రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడం: దీనివల్ల నేల క్షీణత తగ్గుతుంది.
భూసార పరీక్షలు చేయించడం: నేల ఆరోగ్యాన్ని తెలుసుకొని సరైన యాజమాన్యం పాటించడం. సారవంతమైన నేల లక్షణాలు ఈ విధంగా ఉంటాయి సరైన ఉదజని సూచిక
మంచి నీటి నిలుపుదల సామర్థ్యం.
పోషకాల లభ్యత, సూక్ష్మజీవుల చర్య. ఇలా ఉంటాయి అని తెలిపారు అలానే మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట అవశేషాల యాజమాన్యం నేల ఆరోగ్య పరిరక్షణ పై పంటల అవశేషాల ను కాల్చటం చేయరాదు పర్యావరణన్నీ కాపాడుకోవచ్చు అలానే



పంటల అవశేషాలను నేలలో కలియ దున్నాలి అలా దున్నటమ్ వలన భూసారాన్ని కాపాడుకోవాలి అని చేపటం జరిగింది.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, కె నాగ శ్రీనివాసరావు, కే ఎన్ వి.ప్రసాద్ గ్రామ వ్యవసాయ సహాయకుడు..చైతన్య బెల్ల%శీ%వారిపాలెం సర్పంచ్ పి పి శివ రాంబాబు , పార్టీ నాయకులు కారంకి సుబ్బారావు గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు.

రేపల్లె....
గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు ఈయనే ప్రభువైన క్రీస్తు.తాసిల్దార్ వారి కార్యాలయంలో . నిజాంపట్నం లో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనగాని శివప్రసాద్ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కటింగ్ చేసినారు. క్రిస్మస్ వేడుకల్లో టిడిపి నాయకులుఎంపీపీ హరినాథ్ బాబుజడ్పిటిసి నర్ర సుబ్బయ్య టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణనిజాంపట్నం తాసిల్దార్ శ్రీనివాసరావు తాసిల్దార్ఆఫీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## రేపల్లె రోటరీ క్లబ్ ఆఫ్ రూరల్..ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ హోమ్ నందు 25 మంది పేద విద్యార్థులకు పరుపులు నూతన వస్త్రాలు అందజేత

రేపల్లె..
రేపల్లె రోటరీ క్లబ్ ఆఫ్ రూరల్ ఆధ్వర్యంలో ఇసు కపల్లి లో గల అభ్యుదయ బాలికల సేవాసదన్ చిల్డ్రన్స్ హోమ్ నందు గల 25 మంది బాలికలు పేద విద్యార్థులకు 25 పరుపులు నూతన వస్త్రాలు క్లబ్ సభ్యులు అందజేశారు.. రోటరీ క్లబ్ అధ్యక్షుడు జివిఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్ రీజినల్ చైర్మన్ ఎం ఎం సక్సేన కార్యదర్శి ఆర్కే రామకృష్ణ ప్రబల సుబ్రహ్మణ్యం యార్లగడ్డ బుచ్చిరావు జి బాపారావు.. వై సాయేశ్వరరావు డి రామారావు సిహెచ్ కిషోర్ కే పూర్ణచంద్రరావు.. ఆశ్రమ నిర్వాహకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు



# క్రీడలు నిత్య సాధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు.

**- మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి. వెంకటేష్**

కర్నూలు స్పోర్ట్స్ న్యూస్:
ప్రతినిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చునని జిల్లా నుంచి ఒలంపిక్స్ వరకు చేరుకోవడానికి సాధనే మంచి మార్గమని కర్నూల్ మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి. వెంకటేష్ తెలిపారు. కర్నూలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ బాస్కెట్బాల్ క్రీడా ప్రాంగణంలో రెండవ ఆహ్వానిత భూషణరావు మెమోరియల్ బాస్కెట్ బాల్ పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి. వెంకటేష్ క్రీడాకారులను పరిచయ కార్యక్రమం అనంతరం ప్రసంగిస్తూ బాస్కెట్బాల్ క్రీడకు భూషణరావు జిల్లాలో వెలకట్టలేని కృషి చేశాడని అతని ద్వారా ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో అద్భుతంగా రాణించి ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా స్థిరపడ్డారని అతని సేవలు వెల కట్టలేనివని తెలిపారు. ఇలా ప్రతి సంవత్సరం ఆహ్వానిత బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. అనంత ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అనంత నాయుడు మాట్లాడుతూ క్రీడల్లో తరచూ పోటీలు నిర్వహించడం పాల్గొనడం చేయడం ద్వారా క్రీడాకారులు మరిగైన ప్రదర్శన ఇస్తారని తెలిపారు. రాష్ట్రం నలుమూల నుంచి 20 పురుషుల జట్లు పాల్గొన్నట్టు , ఈ పోటీలు మూడు రోజులపాటు ఫ్లడ్ లైట్లలో కూడా మ్యాచులు నిర్వహిస్తున్నామని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు దాదాభాష తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు , బాస్కెట్బాల్ అధ్యక్షురాలు నీలిమారెడ్డి, కార్యదర్శి భాను ప్రసాద్, టిడిపి యువ నాయకులు గౌతమ్ రెడ్డి , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ముస్తహీర్ , శిరీష ,గీత , వలి , మురళీకృష్ణ క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వేధింపులపై ఫిర్యాదు చేయండి..

## - నిజాంపట్నం ఎస్సై తిరుపతి రావు.

రేపల్లె.. నిజాంపట్నం..
సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న వేధింపులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు సూచించారు గుత్తి తిరిగి వ్యక్తుల మెసేజ్లు లింకులు ఓపెన్ చేయరాదన్నారు తమ వ్యక్తిగత వివరాలు ఫోటోలు వీడియోలు ఎవరికీ పంపకూడదని సూచించారు వేధింపులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలు భయం లేకుండా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు..



# .ప్రతి విద్యార్థి విద్యతో పాటు ఎదో ఒక క్రీడాలో ప్రావీణ్యం సాధించాలి





నంద్యాల పట్టణం %చీ+ూ%'%ం% కాలనీలోని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక స్పోర్ట్స్ డే ప్రారంభ వేడుకకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి %చీఎం% ఫిరోజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై తన చేతులా మీదుగా క్రీడాపోటిలను ప్రారంభించి క్రికెట్ వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా %చీఎం% ఫిరోజ్ గారు మాట్లాడుతూ గురురాజా విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అటు విద్య రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు క్రీడా రంగంలో కూడ మంచి ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు.ప్రతి విద్యార్థి విద్యతో పాటు ఎదో ఒక క్రీడాలో ప్రావీణ్యం సాధించాలని తద్వార శారీరకంగా మరియు మానసికంగా ధృడంగా ఉంటూ భవిష్యత్తు లో ఎటువంటి సమస్య వచ్చిన ఎదురుకొనే సామర్థ్యం వారికి వస్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాల్లో రాణించిన క్రీడాకారులకు ప్రత్యేకంగా రిజర్వేషన్ ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటిల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందిస్తూ వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గురురాజా విద్యాసంస్థల అధినేత డా దస్తగిరి రెడ్డి,రామకృష్ణ విద్యాసంస్థల చైర్మెన్ డా రామకృష్ణ రెడ్డి, టీడీపీ నాయకులు తాతిరెడ్డి తులసిరెడ్డి, షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డి, %ఞూఞా% రాజు, అధ్యాపకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 23.లక్షల విలువ చేసే ఎరువులు సీజ్

## ట్యాంక్ బండ్ రోడ్డులో ఉన్న.కిసాన్ మాల్. శ్రీ మంజునాథ. ట్రేడర్స్. మారుతి ట్రేడర్స్.లపై దాడులు

ఎమ్మిగనూరు డిసెంబర్
ఇంటర్నల్ స్క్వాడ్ 23.62 లక్షల విలువ చేసే ఎరువులు అమ్మకాలు నిలుపుదల.
సహాయ వ్యవసాయ సంచాలకులు పత్తికొండ విజయమోహన్ఎమ్మిగనూరు, ఎరువుల దుకాణం తనిఖీల్లో భాగంగా ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్నకిసాన్ మాల్ 20.86 లక్షలుశ్రీ మంజునాథ ట్రేడర్స్ 1.67 లక్షలు, మరియు మారుతీ ఫెర్టిలైజర్స్ 1.09 లక్షలు విలువలు చేసే ఎరువులు ఓఫామ్ఇన్క్లూడింగ్ చేయకుండా బిజినెస్ చేస్తున్నారు కావున అమ్మకాలు నిలుపుదల చేయడ మయినది.ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు ,పత్తికొండ విజయ్ మోహన్ ఇందువెంట సహాయవ్యవసాయసంచాలకులు ,ఎమ్మిగనూరు మహమ్మద్ ఖాద్రి మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు,ఎం.శివశంకర్,,వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులుపాల్గొన్నారు.ఎం.శివ శంకర్, మండల వ్యవసాయఅధికారి,ఎమ్మిగనూరు



అక్షర విజేత



# మంత్రాలయంలో యదేచ్చగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

## -తహశీల్దార్ రమదేవికు వినతి

ఎమ్మిగనూరు డిసెంబర్ 12 న్యూస్మంత్రాలయ పుణ్యక్షేత్రంలోని తుంగభద్ర నదిలో ఇసుకను యదేచ్చగా అక్రమార్కులు అధికార పార్టీల అండ దండలతోనే అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే, అరికట్టాల్సిన రెవెన్యూ శాఖ, మైనింగ్ మరియు పోలీస్ శాఖ అధికారులు చూసి, చూడనట్లుగావ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండెపోగుల రంగన్న అలియాస్ నేపాల్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు డివిజన్ అధ్యక్షులు చార్లెస్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్ లు కలిసి తహసిల్దార్ రమాదేవి కు వినతి పత్రం అందించారుఇసుక బకాసురులు ఒక ట్రిప్పు 4000 నుండి 5000 వరకు అక్రమ ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంటే అధికారులు మాత్రం మామూళ్ళు మత్తులో నిలిచిపోయారని ప్రజలు చర్చించుకుంటున్నారని వారు అన్నారు. అక్రమదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనిఅక్రమ ఇసుక ట్రాక్టర్ లపై అధికారులు వాటాలు పంచుకొనిసొమ్ముచేసుకుంటున్నారనిఇందులో నాయకులకు కూడా వాటాలు వెళుతున్నాయని, అందుకే రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖమైనింగ్ అధికారులు చూసి, చూడనట్లు వ్యవరిస్తున్నారని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు.ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ జీతం ను పక్కన పెట్టి అక్రమ సొమ్ముకు అలవాటు పడి అక్రమార్కులకు అండగా నిలబడుతున్నారని, ఇలాంటి వాటిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి తుంగభద్ర నదిని సందర్శించిఅధికారులు పై సస్పెండ్ వేటు వేయాలని, అలాగే ఇసుక బకాసురల నుండి తుంగభద్ర నదిని, మరియు భూగర్భ జలాలను కాపాడాలని వారు కోరారు. ఇటీవల ఇసుక అక్రమదారులపైపాత్రికేయులు నిజాన్ని నిర్భయంగా రాస్తున్న వారిపై అక్రమ ఇసుకదారులు బెదిరించి,దాడి చేయడానికి ప్రయత్నం చేశారంటే ఇసుక అక్రమదారులు ఎంత బరితెగించారో అర్తం అవుతోందని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. సాక్షాత్తు పోలీస్ స్టేషన్ ఎదుటే పాత్రికేయులను బెదిరించిన పోలీసు అధికారులు పట్టించుకోలేక పోతున్నారంటే అక్రమ ఇసుకదారులు వారికీ మమ్ముళ్ల ఎంత ముట్ట చొప్పుతున్నారో ఇంటే అర్థం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనేచర్యలుతీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇవ్వన్నీ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయినా కూడా పోలీస్ అధికారులు



నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ప్రజలుచర్చించుకుంటున్నారురాబోవు వేసివి కాలంలో మంత్రాలయం,కలుదేవకుంటచిలకలడోన కు తుంగభద్ర నది నుండి నీరు సరఫరా అవుతుందని ఇసుక అక్రమార్కులు ఇసుకను తోడేస్తే భూగర్భ జలాలఅడుగంటిపోతున్నాయని, తాగు నీటి సరఫరా నిలిచిపోతే గ్రామాలకు తాగునీటి కష్టాలు మొదలు అవుతాయని వారు అన్నారు. తమరు మండల మేజిస్ట్రేట్ అయినందున ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, భూగర్భ జలాలు అడుగంటి పోకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని వారు వినతి పత్రం అందచేశారు.

# దశాబ్ద కాల ఆదోని జిల్లా నినాదం నాయకులకు వినపడలేదా.???

## - రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి

ఎమ్మిగనూరు డిసెంబర్ 12 న్యూస్ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవరోజు రిలే నిరాహారదీక్షకు మద్దతుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామి రెడ్డి పాల్గొని నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు శేఖర్, ఉదయ్ కాజా ,కృష్ణ, అఫ్రిది ,రఘు నాయకులు నిరసనకు కూర్చున్నారు అనంతరం రాయలసీమ సాగునీటి సాధన అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాల నినాదంఈప్రాంతనాయకులకు వినబడలేదా అని సూటిగా ప్రశ్నిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదృష్టికి ఆదోని జిల్లా కావాలని తీసుకెళ్తే సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎన్నికల హామీలు దీనిని ప్రకటించామా అని అడగటం ఏంటని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఆయన ఆర్డిఎస్, హంద్రీనీవా, గుండ్రేవుల ప్రాజెక్టులకు అతీగతి లేవని ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఎన్ని నెరవేర్చారని సూటిగా ప్రశ్నించారు ఆదోని నీ జిల్లాగా ప్రకటించడానికి అన్ని అర్హతలు ఆదోనికి ఉన్నాయని గత 50 సంవత్సరాల క్రితమే ఆదోని ని రెండవ ముంబై గా పిలిచేవారని విస్తీర్ణత లో కొత్తగా ఏర్పాటు చేసిన కాకినాడ ఎన్ టి ఆర్ కోనసీమ, పశ్చిమగోదావరి కంటే పెద్దదని జనాభా రిత్యా కృష్ణా జిల్లాతో సరి సమానమైన జనాభా ఇక్కడ ఉందని దాదాపు రాయలసీమ ప్రాంతంలో 50 లక్షల మంది ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళటం యువగళం పేరుతో పర్యటన చేసి నా మనసు చెల్లించింది అసెంబ్లీ సాక్షిగా చెప్పిన నారా లోకేష్ఈ ప్రాంత అభివృద్ధి మాకు లక్ష్యం అని చెప్పిన మాటను నెరవేర్చమని ఈరోజు కూటమి ప్రభుత్వంను అభ్యర్థిస్తున్నామని ఆదోని జిల్లా ఇవ్వవలసిన ఆవశ్యకత ఉందని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ ఏర్పాటు చేయాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు ఈ కార్యక్రమానికి మద్దతుగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి రాజీవ్, నాయకులు సోమిరెడ్డి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు గురురాజ్ దేశాయ్ , బిజెపి జిల్లా కార్యదర్శి



దయాసాగర్, బిజెపి నాయకులు లలిత్ జైన్, బి ఎల్.నారాయణ, ఎం ఈ ఎఫ్. జిల్లా నాయకులు తిమ్మరాజు ఆర్పిపిఎస్ నాయకులు నల్లారెడ్డి,లక్కీ ఫ్రూట్స్ అదినేత అశోక్, సీను తదితరులు మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గణేష్,బతుకమ్మసత్యనారాయణ రెడ్డి, బతుకన్నమహబూబ్, శైక్షవాలి, ఉరుకుందు, ఓబులేసు నాయుడుశిల్పి భాస్కర్ లోకేష్,రామన్న గౌడ్,శివరాంలింగాడు,పీరుభాషఉరుకుందువీరేశ్ తదితరులు పాల్గొన్నారు

# బాపట్ల జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**-రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించడం బాధాకరం-పోలీసులు వేగంగా స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు**

**-రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఇప్పటికే జాతీయ రహదారులపై 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం-జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్**

**బాపట్ల జిల్లా**

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించడం అత్యంత బాధాకరమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దోనేపూడి %-% కోటిపల్లి గ్రామాల మధ్య చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ గారు స్వయంగా సందర్శించారు. ప్రమాదం చోటుచేసుకోవడానికి గల కారణాలను అక్కడి పోలీస్ అధికారుల నుండి తెలుసుకొని, తదుపరి దర్యాప్తు మరియు ఆ ప్రాంతంలో ఇకపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు ఇచ్చారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు, కొల్లూరు మండలంలోని లంక గ్రామాల నుండి కొబ్బరికాయలను టాటా ఏసీ ట్రక్‌లో లోడ్ చేసుకొని చెరుకుపల్లికి వెళ్తుండగా, ధోనేపూడి %-% కోటిపల్లి మధ్య వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలో బోల్తాపడిందన్నారు. ప్రమాద సమయంలో వాహనం లోపల క్యాబిన్లో ముగ్గురు, వాహనం పైన నలుగురు వ్యక్తులు ఉన్నారన్నారు. ప్రమాదంలో వాహనం పైన కూర్చున్న భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామంకు చెందిన ఛత్రగడ్డ కాంతారావు (50), పెసర్లంక శ్రీనివాసరావు (55), వెల్లటూరు గ్రామంకు చెందిన షేక్ ఇస్మాయిల్ (60) అనే ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వాహనంలో ఉన్న మరో ముగ్గురికి గాయాలయ్యాయని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఎస్పీ తెలిపారు. కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న నేషనల్ హైవేలపై రహదారి భద్రతను పర్యవేక్షించేందుకు ఇప్పటికే 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామని, ఈ బృందాలు సంబంధిత ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నాయని వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించడం పోలీసు శాఖ ముఖ్య ధ్యేయమని ఎస్పీ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు ఎస్బీ ఇన్స్పెక్టర్ జి. నారాయణ, వేమూరు సీఐ పి.వి. ఆంజనేయులు, భట్టిప్రోలు ఎస్ఐ ఎం. శివయ్య, ఇతర పోలీసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు



# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సభను జయప్రదం చేయండి

## -రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు






జిల్లాదివ్యాంగుల సాధికారత ఫోరం.డిఈఎఫ్.కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ ఆదివారం డిఈఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని" శ్రీ కుర్ణీ కళ్యాణ మండపం లో జరగబోయేప్రపంచ దివ్యాంగులదినోత్సవంసభకు జిల్లా నలుమూలల నుంచి దివ్యాంగ సోదర, సోదరీమణులందరూ తప్పకుండా రావాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం వెంకటేష్, ఇస్మాయిల్, రంజాన్, నర్సింహులు, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడికల్ ఎస్సీ కాలనీలో చీకటి కరెంట్ తొలగించిన ఏఈ సిబ్బంది



ఎమ్మిగనూరు డిసెంబర్ 12

ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలో ఈ సాయంకాలమున ఎమ్మిగనూరు ఏఈ సిబ్బంది వారు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి కనెక్షన్లు అనధికారకంగా తొలగించడం జరిగింది. ఇదేమిటని ప్రజలు ప్రశ్నించగా మీరు బిల్లులు చెల్లించాల్సిందే అని వాళ్ళు చెప్పడం జరిగింది. మేము ఎస్సీలము మాకు 200 యూనిట్లు వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని చెప్పినా కూడా వినకుండగా వారి ఇంటికి సప్లై కరెంట్ కనెక్షన్లను కట్ చేయడం జరిగింది కరెంట్ కట్ చేసిన ఎమ్మినూరు ఏఈ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులుఅభిప్రాయపడుతున్నారు ఈ విషయంపై సోమవారం నా కలెక్టర్ వారి ప్రజా దర్బార్ కు ఫిర్యాదు చేయాలని ఎస్సీ కాలినీ వాసులు కోరుతున్నారు కరెంట్ కట్టి చేసినటువంటి ఏఈ ని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు

# దివ్యాంగులకు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసిన హైదరాబాద్ కు చెందిన రిలయబుల్ ట్రస్ట్ నిర్వాహకులు



రేపల్లె

సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి, పేదలకు సహాయ సహకారాలను అందిస్తే సమాజంలో పేదరికంను అరికట్టవచ్చని తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలైబుల్ ట్రస్ట్ ట్రస్టీ తుపాకుల రవిసత్యానందం తన ఉదారతను చాటుకుని రామయ్య వికలాంగుల కాలనీలోని దివ్యంగులకు నెలకు సరిపడా బియ్యం బస్తా, కందిపప్పు, నూనె, గోదుమపిండి, కారం, ఇతర నిత్యావసరాలను అందించటం సంతోషకరమని తెలిపారు. ట్రస్ట్ ట్రస్టీ రవి సత్యానందం మాట్లాడుతూ తాముచదువుకుంటున్న రోజులనుంచి పేదలకు సహాయం చేయటం అలవాటని తన తోటి స్నేహితులతో కలిసి అప్పుడప్పుడు ఇటువంటి సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటామన్నారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు తమవంతుగా తోచిన సహాయంను అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఇదేవిధంగా హైదరాబాద్, ఏటూరు నాగారం, ఖమ్మం, మల్కాపురం, తదితర ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు, నిత్యావసరాల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ కిట్‌లు, తాగునీటికి బావులు తవ్వించటం, వరద బాదితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో రామయ్య వికలాంగుల కాలనీకి చెందిన 400 మంది పేదలకు నిత్యావసరాల పంపిణీ చేశారు.

## ఆటో బోల్తా పడి ముగ్గురు మృతి ఇద్దరు గాయాలు.

## సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి%-%వెల్లటూరు మధ్యలో

కొబ్బరి బొండాలు తరలిస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా

ముగ్గురు మృతి, మరో ఇద్దరికి గాయాలు మరణించిన వ్యక్తులు

చత్రగడ్డ కాంతారావు( 50) చింతమోటు గ్రామం, భట్టిప్రోలు మండలం

పెసరలంక శ్రీనివాసరావు( 55) చింతమోటు గ్రామం, భట్టిప్రోలు మండలం, షేక్ ఇస్మాయిల్( 60) వెల్లటూరు గ్రామం, భట్టిప్రోలు మండలం

-గాయపడిన వ్యక్తులు

సమ్మేట పౌతురాజు,సమ్మేట గణేష్

చింతమోటు గ్రామం, ప్రభుత్వ ఆసుపత్రి, తెనాలి కి తరలింపు

ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

స్పాట్‌కు చేరుకుని ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.

గాయపడిన వారికి అత్యవసర వైద్యం, మెరుగైన చికిత్స అందించాలని

అధికారులకు తక్షణ చర్యలు తీసుకోండి అని ఆదేశించారు.

